ఘనంగా ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పట్టణ మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఉత్తమ పురస్కారం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 30 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 27 జనవరి 2026



ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని



# ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా

**న్యూఢిల్లీ,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని..



ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడిం చారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ మిగతా2లో...

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**న్యూఢిల్లీ,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి మిగతా2లో...

## అమరావతిలో వేడుకలు

# అభినందనీయం

- రాజ్యాంగస్ఫూర్తితో ఏపిలో అభివృద్ధి
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రలు పాల్గొన్నారు. పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర మిగతా2లో...

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

అదేబాటలో కాంగ్రెస్ పాలకులు: బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



**హైదరాబాద్,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మిగతా2లో...




## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హుస్నాబాద్‌లో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నం

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను

# బొందపెట్టాలి

- బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు:
- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజక వర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ

మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

(మొదటి పేజీ తరువాయి)

మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

**ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు**

**ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత**

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్**

**హైదరాబాద్,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు-మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జివో సవరణ.. సవరణ జీవో నెంబర్ 103 జారీ



**హైదరాబాద్,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

# ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

(మొదటి పేజీ తరువాయి)

వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# అమరావతిలో వేడుకలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సిద్దిపేట,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ స్టేషన్‌లో మేడారం స్పెషల్ బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎక్కడా రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4000 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఒక్క హుస్నాబాద్ డిపో నుండే మేడారానికి 50 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఎవరూ ఇబ్బంది పడకుండా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం అత్యంత సురక్షితమైనదని, ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉందని మంత్రి వివరించారు. భక్తులు నడక సాగించే అవసరం లేకుండా, నేరుగా అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లగలిగే రవాణా సౌకర్యం కేవలం ప్రభుత్వ బస్సులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ వాహనాలలో రద్దీ , ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రజలు ఆర్టీసీని ఎంచుకోవాలని కోరారు. జాతరలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే క్రమంలో చిన్న పిల్లలు తప్పిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ , ఆర్టీసీ సంయుక్తంగా ఒక వినూత్న చర్య చేపట్టాయి. జాతరకు వచ్చే ప్రతి చిన్న బిడ్డ చేతికి పేరు , తల్లిదండ్రుల ఫోన్ నంబర్ నమోదు చేసిన ఒక ప్రత్యేక బ్యాండ్‌ను కడతారు. ఒకవేళ రద్దీలో పిల్లలు తప్పిపోయినా, ఈ బ్యాండ్ ఆధారంగా వారిని వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి వీలవుతుంది. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. హుస్నాబాద్ నుండి ప్రారంభమైన ఈ బస్సు సర్వీసులు జాతర ముగిసే వరకు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

**● బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు**

**హైదరాబాద్,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# పట్టణ మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఉత్తమ పురస్కారం





**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రజల ప్రశంసలు పొందిన అధికారులను జిల్లా యంత్రాంగం గుర్తించింది. పరకాల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో టిపిఓ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే.సుష్మతో పాటు మున్సిపల్ ఆర్ఐగా సేవలందిస్తున్న గూబల రవిలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉత్తమ పురస్కారాలను అందజేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరి, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నందుకు వారి సేవలను కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, ఫిర్యాదుల సత్వర పరిష్కారం వంటి అంశాల్లో మున్సిపల్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేసే అధికారులను ప్రోత్సహించడమే ఈ పురస్కారాల ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. పురస్కార ప్రదాన కార్యక్రమంలో మున్సిపల్ సహ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కే.సుష్మ, గుబల రవిలకు అభినందనలు తెలియజేశారు. వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, పరకాల పట్టణ అభివృద్ధికి మరింత దోహదపడాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ పురస్కారాలు మున్సిపల్ సిబ్బందిలో పని పట్ల మరింత ఉత్సాహాన్ని పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# న్యాయ వేదిక ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులుగా అశోక్ నియామకం



**ములుగు,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్ ను సామాజిక న్యాయ వేదిక ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించినట్లు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ ప్రకటించారు. గతంలో అశోక్ ముదిరాజ్ సోషల్ వర్కర్ గా, కార్మిక సంఘాల నాయకునిగా, రాష్ట్ర స్థాయిలో పనిచేసిన ఉద్యమ నాయకులు రాష్ట్రంలో మంచి పరిచయాలు పేరు ప్రఖ్యాతులుగల నాయకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు, ముదిరాజ్ లు రాష్ట్రంలో బిసి కులాల లో అత్యధిక జనాభా కలిగిన కులం, రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలని కృత నిశ్చయంతో ఉన్నందున.. ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా శానబోయిన అశోక్ ముదిరాజ్ ను నియమిస్తూ ఈ ఉత్తర్వులు జారీచేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు







## జాతీయ జెండాను ఎగరేసిన ప్రధానోపాధ్యాయులు పేరయ్య

## ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న

**మహబూబాబాద్, ప్రతినిధి । జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిరోల్ మండలం చిలుకోయలపాడు గ్రామంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పేరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం చేసారు. తదుపరి విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు పేరయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ నడవాలని సూచించారు. అలాగే, విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలనీ అన్నారు. గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ, "మన యువతలో చిన్న వయసు నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సాంఘిక బాధ్యతలతో కూడిన విలువలను పెంపొందించడం ఎంతో అవసరం. ఈ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలి" అని తెలిపారు. విశేషంగా, చదువుతో పాటు నైతిక విలువలు, సామాజిక స్పృహ పెంపొందించే కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులు అందజేయబడ్డాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

# మల్లంపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**మల్లంపల్లి మండల ప్రతినిధి ప్రతినిధి జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల బీజేపీ కన్వీనర్ బైకాని మహేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం, గణతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాదీజ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న, బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మరాతి సారన్న, గొట్టిముక్కుల నరేష్ శర్మ, పోతరాజు రమేష్, కందునూరి సాయిరాజ్, షారన్ రాజు, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, తాడెబోయిన ప్రవీణ్, పోలోజు చంద్రచారి, పాపిరెడ్డి, బయ్య సదానందం, బక్కి శ్రీధర్, గుండా కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తలు, స్థానిక విద్యావేత్తలు, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తిని, జాతీయ ఐక్యతను ఘనంగా చాటిచెప్పారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి.

# శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలకు ఘన సన్నాహాలు



**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో వచ్చే ఫిబ్రవరి 15, 2026 (ఆదివారం) రోజున అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సుమారు 50 సంవత్సరాల అనంతరం మహా రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఈ మహోత్సవం భక్తులకు చిరస్మరణీయంగా నిలిచేలా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున శాంతి భద్రతలు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆలయ సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు ఘనంగా జరగేలా దేవస్థాన కమిటీ, అర్చకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. పరకాల ఆర్డీఓ నారాయణ, ఎంఆర్ఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు,ధర్మకర్తలు డా. సరోజన సత్యనారాయణ, కందుకూరి శ్రీధర్, తోట రవి, నవీన్, సావులారామ్, సంధ్య సత్యనారాయణ, వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని సమావేశంలో నిర్ణయించారు.

# మల్లంపల్లి మండల కేంద్రం నుంచి మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు ప్రారంభం....





**మల్లంపల్లి మండల ప్రతిది జనవరి 26 (పిసీడబ్ల్యూ న్యూస్):** మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం మల్లంపల్లి మండల కేంద్రం నుంచి మేడారానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను ఘనంగా ప్రారంభించారు. జాతర సందర్భంగా లక్షలాది భక్తులు తరలివెళ్లే అవకాశముండటంతో, రవాణా ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సులను మల్లంపల్లి సర్పంచ్ లాద శ్యామ్ రావు, ఉపసర్పంచ్ అంకం సురేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. హకీంపేట డిఎం సరిత, మల్లంపల్లి మండలం ఎంపీడీవో అనిత, వరంగల్ టు డిపో కంట్రోలర్ కొంగర రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, మేడారం జాతర తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన మహా పర్వదినమని, ఈ జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం ఎంతో అవసరమని, అందుకే ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. మల్లంపల్లి మండలం పరిధిలోని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం జాతరకు తరలివెళ్లనున్న నేపథ్యంలో, రద్దీని దృష్టిలో పెట్టుకుని అవసరాన్ని బట్టి అదనపు బస్సులు కూడా నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఉదయం తొలిగంటల నుంచే బస్సులు అందుబాటులో ఉంటాయని, భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రయాణ సమయంలో భద్రతా నియమాలు పాటించాలని, బస్సుల్లో క్రమశిక్షణతో ప్రయాణించాలని, మహిళలు, వృద్ధులు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అధికారులు భరోసా ఇచ్చారు. మేడారం జాతరను భక్తులు సుఖశాంతులతో దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.

# అమ్మవారి గద్దెల వరకు ఆర్టీసీ బస్సులు.

## ప్రైవేట్ వాహనాల్లో ఎందుకు పడతారో ఆ తిప్పలు

## బస్సులు లేవని బాధపడకండి, జాతర అయిపోయేంతవరకు అదనపు బస్సులను కూడా తిప్పుతామండి.

## తొర్రూర్ బస్ డిపో మేనేజర్ పద్మావతి వెల్లడి



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 26(పిసీడబ్ల్యూ న్యూస్):** జాతర అంటేనే మహా జనం వస్తారు. మీరు అదనపు బస్సులు వేస్తామంటే మేం వెళ్లకుండా ఉంటామా. మేడారం అంటేనే రెండు సంవత్సరాలకు వచ్చే ఒకసారి పండగ. మహా జాతరతో నిండుతుంది ఆ ప్రాంతమంతా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయి ఎంతో మెండుగా. మేడారం వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మేడారం క్యాంపును డీఎం పద్మావతి సోమవారం ప్రారంభించారు. మేడారం జాతరకు వెళ్లి భక్తుల కోసం వారి సౌకర్యార్థం స్థానిక తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో రోజు వారు తిరిగే100 బస్సులు కాకుండా మరికొన్ని అదనపు బస్సులను కూడా ఏర్పాటు చేస్తామని డిపోడియం పద్మావతి తెలిపారు. ఆర్టీసీ బస్సులో వెళ్లండి హాయిగా అమ్మవారి గద్దెల దగ్గర దిగండి ప్రైవేట్ వాహనాలను సందర్శించి ఐదు కిలోమీటర్ల దూరం లో దిగితే అక్కడ నుండి ఎలా వెళ్తారు ఒకసారి ఆలోచన చేయండి వెళ్లేదే దేవుని ముక్కు ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి అమ్మవారి కృపకు పాత్రులు కండి. ఈ కార్యక్రమంలో డిపో డిఎం తోపాటు ఎం.ఎఫ్ విజయ్ కుమార్, ఎస్ టి ఐ రజిత రెడ్డి ,బస్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్, ఎం సి గోపాల్ రెడ్డి ఎడిసిలు ప్రయాణికులు పాల్గొన్నారు

## తూడి లచ్చన్న ఆధ్వర్యంలో బహుమతులు



**గంగాధర జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు మల్లాపూర్ గ్రామంలోని నడింపల్లి అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు తూడి లచ్చన్న గేమ్స్ ఆడిన వారికీ బహుమతులు అందజేశారు మరియు కొండగట్టు గిరిప్రదక్షణ వ్యవస్థాపకులు శ్రీ రామదాసి సురేష్ ఆత్మా రామ్ మహారాజ్ గురువు గారు వసంత పంచమి రోజున బాసర సరస్వతి అమ్మ వారి వద్ద పూజ చెపించిన పలకలు, బుక్స్, పెన్సిల్స్ స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ చేర్మెన్ తూడి కళ్యాణ్ ద్వారా సెంటర్ కు అందించిన వాటిని నేటి రోజున పిల్లలకు పంపిణి చేయడం జరిగింది.

## జై వాసవి వాసవి క్లబ్ కాపుల్స్ కెఎన్ఆర్ అద్వర్యములో గణతంత్ర వేడుకలు....




**గంగాధర జనవరి 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు వాసవీ క్లబ్ కాపుల్స్ కరీంనగర్ ప్రెసిడెంట్ జిల్లా జగదీష్ అద్వర్యములో గణేష్ నగర్ లో పెద్ద గణేష్ సర్కిల్ వద్ద వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సూచన మేరకు 77 వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినవి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 107 ఎ డిస్ట్ ఆఫీసర్లు చందా రవీందర్ సామలక్ష్మణ్ ఆర్ సి రాచమల్ల గాయిత్రీ గణేష్ నగర్ ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం ప్రముఖులు బండ సత్తయ్య.కొలిపాక అంజన్న దేవిశెట్టి నవీన్ పి విజయ్ థానుకు సాయి.కొలిపాక శ్రీనివాస్ కూర మహిపాల్ రెడ్డి .శ్యామల కుమార్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గణేష్ నగర్ ప్రజలు నాయకులు పాలగొన్నారు అధ్యక్షులు జిల్లా జగదీష్ జనరల్ సెక్రటరీ సుద్దాల వెంకటేష్ ట్రెజరర్ కొమురవెల్లి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు






**గంగాధర జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి క్యాలెండర్ ఆఫ్ ద ఇయర్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకని క్లబ్ అధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్ సెక్రటరీ తంశెట్టి శ్రీనివాస్ కోశాధికారి ఎరుకుల నాగార్జున మరియు ఆర్యవైశ్య సేవాదళ్ ప్రెసిడెంట్ రేగురి కరుణాకర్ గౌరవ అధ్యక్షులు నలుమాచు హరికిషన్ మండలంలోని ఆర్యవైశ్య సోదరులు స్కూల్ పిల్లలు టీచర్ సమక్షంలో స్వీట్స్ అండ్ పండ్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు.

## కరీంనగర్ పార్లమెంటు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్,జనవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున పార్లమెంట్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నవభారత నిర్మాణం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం నాడు మన రాజ్యాంగ విలువలను స్మరించుకుంటూ, పాటిస్తూ ప్రధాని మోడీ నాయకత్వ సారథ్యంలో చేపట్టిన వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారతదేశము విశ్వ గురువుగా అవతరించడం ఖాయమన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, దండు కొమరయ్య, దాడి సుధాకర్, తనకు సాయి, నవీన్ లతోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ









**కరీంనగర్ టౌన్ జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ పాల్గొన్నారు. అనంతరం 61వ డివిజన్ కాశ్మీర్ గడ్డలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, అలాగే 32వ డివిజన్ హుస్సేనీపురలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి జనగణమనాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకువచ్చిన రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీతో పాటు ఎక్కువ సంఖ్యలో ముస్లింలు పాల్గొని ప్రాణత్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన వీరుల సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ కలిమొద్దీన్, కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, లయీఖ్ ఖాద్రీ, అబ్దుల్ రహ్మాన్, హాజీ, ఎండీ చాంద్, ఎండీ సాజిద్, 32వ డివిజన్ బాధ్యులు సిరాజ్, సలీం, అబ్దుల్ బారీ, బషీర్, నవీద్, ఫిరోజ్, ఆరిఫ్ ఖాన్, షకీర్, అతీఫ్ అహ్మద్, అబ్దుల్ గఫ్ఫర్, మాజిద్ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్యత, సోదరభావం, దేశభక్తితో జరుపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు సందేశమిచ్చారు.

## ముకర్రంపురలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..




**కరీంనగర్ టౌన్ జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ముకర్రంపుర ప్రాంతంలో జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిల్మ్ భవన్ సమీపంలోని వీఖ= ఆన్‌లైన్ సర్వీసెస్ వద్ద ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ఎఐఎంఐఎం ఫ్లోర్ లీడర్, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ సభ్యులు మహమ్మద్ అఖీల్ ఫిరోజ్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఐఎంఐఎం కరీంనగర్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి యువత ముందుకు రావాలని, సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని హాఫిజ్ ముదస్సిర్-ఉర్-రహమాన్ తబ్రైజ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎఐఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**కరీంనగర్,జనవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిందం నరసయ్య మాట్లాడుతూ26 జనవరి మన దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజనీ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును, గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, ఇది ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పిస్తుందన్నారు. ఈ చారిత్రాత్మక దినాన, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినసమరయోధులను రాజ్యాంగాన్ని రూపొందించిన డా. బి.ఆర్. అంబేద్కర్ ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ మహనీయుల త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామ్య దేశంలో నివసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, బొంతల రాణి, చిందం అంజి, నరాల ప్రవీణ్, బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్‌లో దేశభక్తి వెల్లువ..






**కరీంనగర్ టౌన్ జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా, వైభవోపేతంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి జ్యోతిని ప్రజల హృదయాల్లో వెలిగించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నేతలు రాజ్యాంగ విలువలు, దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణపై సందేశం ఇచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, పరేడ్ కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సంస్థలకు ఘనంగా పురస్కారాలు అందజేశారు. దేశభక్తి నినాదాలు, జైహో భారతమాత కీ జై నినాదాలతో పరేడ్ గ్రౌండ్ మార్మోగి, గణతంత్ర దినోత్సవ వేడుకలు చరిత్రలో నిలిచేలా ఘనంగా ముగిశాయి.

## సెక్రెడ్ హార్ట్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఫాదర్ తాపెట్ట షోరీ, ఫాదర్ ప్రభాకర్








**ఖమ్మం, ప్రతినిధి జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థుల్లో మరింతగా నాటే లక్ష్యంతో ఖమ్మం నగరంలోని 59వ డివిజన్లో సెక్రెడ్ హార్ట్ హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం డయోసిస్ వికార్ జనరల్ ఫాదర్ తాపెట్ట షోరీ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథిగా ఫాదర్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ తాపెట్ట షోరీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఆ హక్కులను బాధ్యతతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, నైతిక విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ఫాదర్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, దేశభక్తి భావంతో విద్యాభ్యాసం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ స్టెఫీ మాట్లాడుతూ చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం క్రీడలు, వివిధ పోటీలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే రాజ్యాంగం

**• ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గణతంత్రాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి: డాక్టర్ స్వర్ణకుమారి**





**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేటి గణతంత్రం దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనం రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలు చేపట్టాలని ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్. స్వర్ణకుమారి పిలుపునిచ్చారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో డాక్టర్. స్వర్ణకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని ఆశించి, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని, అలాంటి రాజ్యాంగాన్ని నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పాలకులు అవలంబిస్తున్న విధానాల పట్ల బహుజనులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. వీళ్ళ నుండి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడంతో పాటు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో అత్యధిక సంఖ్యాకులైన బహుజనులు పాలకులుగా అవతరించినప్పుడే మన సమస్యలు పరిష్కారం చెందుతాయన్నారు. ఆనాడే గణతంత్ర దినోత్సవ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి ఇప్పించిన వారవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరనారి మండల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, న్యాయ సలహాదారులు షేక్ నజీమా, గౌరవ సలహాదారులు పి. నాగయ్య, ఉపాధ్యక్షురాలు బి.జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి స్పందన, జిల్లా కార్యదర్శి షరీఫా బేగం, సహాయ కార్యదర్శి జాన్ బి, అధికార ప్రతినిధి బి. త్రివేణి, ఆఫీస్ ఇంచార్జి కృష్ణవేణి, బహుజన, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు దాసరి శ్రీనివాస్, తిరుపతి, పి.నాగేశ్వరావు, పమ్మి రవి, జంకిపల్లి రవి, సర్దార్ డి.నాగేశ్వరావు, శ్రీనివాసచారి, దారా సంజీవరావు, సురభి నాయక్, వీరన్న నాయక్, రవీందర్ నాయక్, భవాని, లక్ష్మీ, అఖిల్, రామకృష్ణ, విజయ, యోనా, లింగయ్య, కవిత, శ్రీదేవి, లతా, స్వాతి, సంధ్య, రాజేష్, రాంబాబు, నాగేంద్ర, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరంలో ఘనంగా 79వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం





**వరంగల్ : జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు 79 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో పలుచోట్ల అంగరంగ వైభవంగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే గేట్ సన్ రైజ్ గ్రామర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు జండా ఆవిష్కరణ చేసిన అనంతరం విద్యార్థిని విద్యార్థులతో జాతీయ నాయకుల వేషధారణలతో స్వాతంత్ర్య ఘట్టాలను స్మరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో స్కూల్ కరస్పాండెంట్ బి. శారద, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బొజ్జం వీరస్వామి, స్రవంతి ,సంధ్య ,స్వాతి , భవాని, అమల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం

**• టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

**• టిడిపి కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం అని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వాసిరెడ్డి రామనాథం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సమన్యాయం, సౌభ్రాతృత్వం, లౌకిక వాదంతో ప్రతిపౌరుడు జాతీయ భావముతో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని అన్నారు. రాజ్యాంగం ద్వారానే దేశంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా భారత రాజ్యాంగం ఏర్పడిందని, భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన మహానుభావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వాలు ప్రజలు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ భక్తితో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మీగడ రామారావు, రాజేశ్వరి, మేకల సత్యవతి, పసలం వెంకటేశ్వర్లు, చంద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గడిపుడి వెంకటేశ్వర్లు, ప్యారిస్ వెంకన్న, మందపల్లి కోటేశ్వరరావు, గుడెపిన్ని నాగేశ్వరరావు, కందిబండ నరసింహారావు, నల్లమల రంజిత్, కాసాని బ్రహ్మం, మహిళా నాయకురాళ్లు తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, పావని, ఘర్ రవీందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు




**అన్నమయ్య జిల్లా: పుంగనూరు జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ జనసేన ఇంచార్జ్ చిన్న రాయల్ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సేవలు అందించే దిశగా జనసేన ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు కోల సోమశేఖర్ మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించాలని, ఎందరో మహనీయుల కృషితో పూర్తి స్వాతంత్రాన్ని పొంది గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. జనసేన పార్టీ ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మణి, నరేష్ రాయల్, శివ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలుకోయలపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• జాతీయ జెండాను ఎగరవేసిన గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న**





**మహబూబాబాద్ ప్రతినిధి జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిరోల్ మండలం చిలుకోయలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలను ప్రారంభించారు.జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తు చేసుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ మేకల సమత-సైదులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇతర పార్టీ నాయకులు, వివిధ కమిటీల ప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడవ డివిజన్లో బిజెపి నేత తోట సాగర్ ఇంటింటా ప్రచారం...







**కరీంనగర్,జనవరి26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడవ డివిజన్ లో బిజెపి నేత, కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ సోమవారం రోజున ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సాగర్ మాట్లాడుతూ ఏడవ డివిజన్ లో బిజెపి కి అనుకూల వాతావరణం ఏర్పడిందని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమనే భావన ప్రజల్లో ఉందన్నారు.కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ను బిజెపికి అప్పగిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారులతో కరీంనగర్ పట్టణం మరింత అభివృద్ధి చెంది అవకాశం ఉందన్నారు. ప్రజా ఆశీస్సులు దీవెనలతో కరీంనగర్ 7వ డివిజన్లో బిజెపి జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## చిలుకోయలపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• జాతీయ జెండాను ఎగరవేసిన గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న**





**మహబూబాబాద్ ప్రతినిధి జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిరోల్ మండలం చిలుకోయలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సరంచ్ ఊడుగుల వెంకన్న జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలను ప్రారంభించారు.జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తు చేసుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ మేకల సమత-సైదులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ కమిటీల ప్రతినిధులు,విద్యార్థులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దినోత్సవ వేడుకలు



**కమలాపూర్:జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండలంలోని శనిగరం గ్రామంలో గల విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో సోమవారం ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్ ఐలా భాస్కర్, ఉపాధ్యాయులు సుమలత,కిరణ్, స్వప్న, కళ్యాణి ,సురేఖ ,రజిత, రవళి, అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**నడికూడ జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2, అంగన్వాడి టీచర్ సంపూర్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజు గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జెండా ఎగురవేసిన అనంతరం అంగన్వాడి పిల్లలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఆయాలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**చిట్యాల జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . జాతీయ జెండాను అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి, కట్కూరి రాజు పథకావిష్కరణ చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మండల మాజీ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు. గుర్రం తిరుపతి. పాముకుంట్ల చందర్.శీలపాక ప్రణీత్. గడ్డం సదానందం.జీడి సురేష్.వివిధ సంఘాల రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య**



**నేలకొండపల్లి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ... దేశంలో గాని రాష్ట్రంలో కానీ పరిపాలన రాజ్యాంగానికి లోబడి ఉండాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించబడ్డాయని గుర్తు చేశారు. ఈ వేడుకలకు పార్టీ మండల నాయకులు, టౌన్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ జాతీయ పండుగను ఘనంగా నిర్వహించారు.

# జర్నలిస్టులకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

- టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని ఆశించి ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని, జర్నలిస్టులు భారత రాజ్యాంగాన్ని మార్గదర్శకంగా తీసుకుని సమాజానికి మేలు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు జీవిస్తున్నారని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజంను భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, మీడియా ఇంచార్జి తిరుపతిరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, వుల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషిరెడ్డి, జిల్లా నాయకులు సంతోష్, మోహన్, జోసఫ్, భువనగిరి యాదగిరి, వెంకట్, పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు, శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కులతో పాటు, బాధ్యతలను గుర్తించాలి

- ట్యాంక్ బండ్ వద్ద అట్టహాసంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదని, బాధ్యతలు కూడా అని అన్నారు. దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని తెలిపారు. మన రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం న్యాయానికి సజీవ సాక్ష్యమని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగమని కలెక్టర్ అన్నారు. గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, శ్రీ చైతన్య విస్ట, న్యూ విజన్ హైస్కూల్, టిజిడబ్ల్యుఆర్ఎస్, టేకులపల్లి, కెజిబివి అర్బన్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్, తెలంగాణ విద్యారణ్య స్కూల్ ల దేశభక్తి స్ఫూరించే గేయాలు, క్లాసికల్, మాస్, జానపద గేయాలకు నృత్యాలు వీక్షకులను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాధికారిని చైతన్య జైని, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, అధికారులు, పెద్ద సంఖ్యలో వీక్షకులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దబోయన శ్రీనివాసరావు



**కల్లూరు, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :**77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కల్లూరు మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దబోయన శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవము సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహానుభావుడు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను పొందుతూ సమాజంలో గుర్తింపు కలిగి ఉన్నామని అన్నారు. అదేవిధంగా సంతాన వేణుగోపాల్ స్వామి చైర్మన్ దారా రంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమై దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పెళ్లి రోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని నిండు నూరేళ్లు ఆరోగ్యవంతులుగా ఉండాలని, శాలువలతో ఘనంగా సన్మానించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణములో అంబేద్కర్ సెంటర్ నందు మున్సిపాలిటీ కమిషనర్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ప్రజల సమస్యల పట్ల పాల్పంచుకుంటూ వాటిని ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం, పార్టీ కి విధేయుడుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కు రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానందుకు అత్యంత సన్నిహితుడుగా మెలుగుతూ పార్టీ కార్యకలాపాలలో పనిచేస్తున్నారు.

# రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం....



**మల్లంపల్లి మండల ప్రతినిధి జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లంపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నేతల ఆధ్వర్యంలో డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించబడ్డాయి.కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ, దేశంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడానికి అవసరమైన హక్కులను మన రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది అని గుర్తుచేశారు. అంబేద్కర్ మరియు ఇతర జాతీయ నాయకులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి రాజ్యాంగం మార్గదర్శిగా ఉంటుందని పేర్కొన్నారు.వారు ప్రత్యేకంగా యువతను కలిసికట్టుగా రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని, అంబేద్కర్ ఆలోచనలు మరియు జాతీయ నాయకుల ఆదర్శాలను కొనసాగించమని కోరారు.కార్యక్రమంలో మొర్రి రాజు, బైకని మహేంద్ర్, ఎండి పాషా, కందగట్ల ప్రదీప్, కట్ల గణపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**మల్లంపల్లి మండల ప్రతినిధి జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఉపసర్పంచ్ గుగులోతు అరుణ, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు మరియు గ్రామస్తులు patriotic పాటలు, నాటకాలు, ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్వాతంత్ర్య సాధనాల మహత్తును గుర్తు చేసుకుంటూ, 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఉత్తమ అధికారులుగా కల్లూరుకు దక్కిన గౌరవం

- ఉత్తమ మున్సిపాలిటీ మేనేజర్‌గా నాగేశ్వరరావు
- ఉత్తమ వ్యవసాయ అధికారినిగా రూప
- ఉత్తమ డిఈఈగా రత్నాకర్
- కలెక్టర్ అందించిన ప్రశంస పత్రంలు







**కల్లూరు, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పేరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా కల్లూరు అధికారులకు గౌరవం దక్కింది. మండలంలో వ్యవసాయ అధికారినిగా పనిచేస్తున్న రూప ఉత్తమ అధికారినిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఉత్తమ మేనేజర్‌గా ప్రశంస పత్రము ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పొందారు. అదేవిధంగా నీటిపారుదల శాఖలో డిఈఈ గా పనిచేస్తున్న రత్నా కొరకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రం అందజేశారు. వారి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రం అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. నీటి పారుధల శాఖ అధికారులు సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ జనసేన పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చిన్న రాయల్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సేవలు అందించే దిశగా జనసేన ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు కోల సోమశేఖర్ మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను అర్పించారని, ఎందరో మహనీయుల కృషితో పూర్తి స్వాతంత్రాన్ని పొంది నేడు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. జనసేన పార్టీ ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మణి, నరేష్ రాయల్, శివ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

• స్టార్ యూత్ అధ్యక్షులు దాసరపు సృజన్



**చిట్యాల జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రం లోని రాంనగర్ కాలనీలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ అధ్యక్షులు దాసరపు సృజన్ జెండా అవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్కూరి కుమార్ ,శీలపక నాగరాజు,గుర్రపు శివ, గుర్రపు తిరుపతి,సరిగొమ్ముల ఆనందం, సునీల్, దాసరపు మహేష్, వేల్పుల రాజుకుమార్, పర్లపెల్లి నవీన్, బోయిని కిరణ్ , గుర్రపు నాగేంద్ర బాబు, సరిగొమ్ముల గణేష్ పాముకుంట్ల వెంకటేష్, కట్కూరి రాజు, గుర్రపు సాయి ,కిట్టు పోషయ్య ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్న దాట్ల ప్రాథమిక పాఠశాల

**దేశభక్తి గీతా లు ఆలకించిన విద్యార్థులు**

**అందరినీ ఆకట్టుకున్న చక్కటి నృత్య ప్రదర్శన**

**అట్టహాసంగాబహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం**





**తొర్రూరు ప్రతినిధి, జనవరి 26(పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీగా గ్రామంలో ప్రభాతభేరి, ర్యాలీ నిర్వహించడం, గ్రామంలోని పలు కూడలిల వద్ద దేశభక్తి గీతాలకు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. విద్యార్థుల నూతన ప్రదర్శనను తిలకించిన గ్రామ ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినంది అభినందించడం జరిగింది. అటు తర్వాత పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించి, జాతీయగీతం ఆలపించి, దేశ స్వతంత్ర సమరయోధులు మరియు రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించారు. 26 జనవరి అనగానే విద్యార్థినీ విద్యార్థుల్లో ఎనలేని ఆనందం చోటు చేసుకుంటుంది. ఎంతో ముచ్చటగా వారు వేసే వేషధారణ అందర్నీ ఆకట్టుకునేలా చేస్తుంది. చిన్నారులు ఇంటిలో వారు చేసే అల్లరి ఈరోజు ఎంతో ముచ్చటగా ఉంటుంది వారు వేసే వేషధారణకి ఇంట్లో వారిని హడావుడి పెట్టిస్తూ తల్లిదండ్రులను బెంబేలెత్తిస్తారు ఈరోజు. బహుమతి కోసం వారు పడే ఆరాటం ఒక పోరాటంలో ఉంటుందని తల్లిదండ్రులు కూడా ఏమీ అనలేక చిన్నారులు కోరుకునే విధంగా వారిని తయారుచేసి పాఠశాలకు పంపిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల రవీందర్ ప్రసంగిస్తూ మనం 77 వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం ,న్యాయం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని అన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి యొక్క కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు జాతీయ నాయకులు కృషిని కీర్తిస్తూ , వారిని స్ఫూర్తిగా తీసుకొని సద్గుణలతో జీవితంలో తమ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో చేగువేరా యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె పాషా మాట్లాడుతూ విద్యార్థులతో గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకుంటున్నామని, జాతీయ నాయకుల సేవలను కొనియాడారు. అటు తర్వాత విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చక్కగా భరతమాత వేషధారణ, మరియు రుద్రమదేవి , ఝాన్సీ లక్ష్మీబాయి, ఇతర జాతీయ నాయకుల వేషధారణ తో పాఠశాలకు వచ్చి చక్కని నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. కృష్ణయ్య , ఉప సర్పంచ్ మిడతపల్లి మధు, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు చింతల సురేష్, కవిత అపర్ణ రామచంద్రు, కార్యదర్శి భూలక్ష్మి, తల్లిదండ్రులు ఉమా , అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే రాజ్యాంగం

• కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు • జాతీయ జెండాను ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ లోలెవార్ రమేష్



**పాలేరు, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అన్ని వర్గాల అభివృద్ధే రాజ్యాంగం అని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ స్పెషల్ ఆఫీసర్ రమేష్ అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేంద్రంలో గల పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం స్పెషల్ ఆఫీసర్ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తు చేసుకునే పవిత్రమైన రోజు గణతంత్ర దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబంపై వేధింపులు దుర్మార్గం

• సిట్ పేరుతో రాజకీయ కక్ష • పోలీసులతో కక్ష సాధింపు రాజకీయాలు తగవు

• రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిట్ పేరుతో కేసీఆర్ కుటుంబంపై వేధింపులు దుర్మార్గమని, పోలీసులతో కక్ష సాధింపు రాజకీయాలు తగవని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కు సిట్ నోటీసులివ్వడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై పగపట్టినట్లుగా వ్యవహరిస్తూ ప్రతీకార చర్యలకు పాల్పడం తీవ్ర ఆక్షేపణీయమని సోమవారం ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కేసీఆర్ కుటుంబ సభ్యులను సిట్, కమిషన్ల పేరుతో పోలీసుల చేత ఇబ్బందులకు గురి చేయడమే తన ఎజెండాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తుండడం దుర్మార్గమని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు కుంభకోణంలో ముఖ్యమంత్రి, ఆయన బంధువులు ఇరుక్కుపోవడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ సిట్ పేరిట వరుస నోటీసులు జారీచేస్తూ నాటకాలు ఆడుతున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ సర్కార్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని, తగిన సమయంలో సరైన బుద్ధి చెబుతారని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**చిట్యాల, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్ ):** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో గణతంత్ర వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాక ఆవిష్కరణ అనంతరం జ× మల్లేష్ మాట్లాడుతూ, దేశ సమగ్రతను, రాజ్యాంగ విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు జవాబుదారీగా సేవలందించాలని సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్‌స్పెక్టర్ (ూ×) శ్రావణ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, నేరరహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఔ× హేమ లత, ంఅ – 3 ఈశ్వరయ్య, ూూ× సమ్మి రెడ్డి, ూూ× మధుసూదన్, పోలీస్ స్టేషన్ రైటర్లు, కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం

• కరస్పాండెంట్ బి.నాగార్జున

• చందన స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పాలేరు, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం అని చందన పాఠశాల కరస్పాండెంట్ బి.నాగార్జున అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం చందన స్కూల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బి.నాగార్జున జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం, రాజ్యాంగ విలువల గురించి వివరించుతూ, "భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సమన్యాయం, సౌభ్రాతృత్వం, లౌకిక వాదంతో ప్రతిపౌరుడు జాతీయ భావముతో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొని, దేశభక్తి గీతాలు పాడారు. అలాగే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం పురస్కరించి జరిగిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ







**హన్మకొండ, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్ ):** ఎల్కతుర్తి సర్కిల్ లో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించిన ఎస్ ఆర్ యు – ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "జాతీయ ఓటర్ల దినోత్సవం మీ ఓటుతో ప్రజా స్వామ్యాన్ని బలోపేతం చేయండి" అనే థీమ్ తో 25-01-2026 న ఎల్కతుర్తి సర్కిల్ వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని, ఓటు విలువను మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పౌరుల బాధ్యతను తెలియజేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల తో పాటు స్థానిక గ్రామస్తులు కూడా చురుకుగా పాల్గొని, ర్యాలీ ద్వారా అందించిన అవగాహనా సందేశాలపై ఆసక్తి చూపించారు. వాలంటీర్లు ప్రజలతో నేరుగా మాట్లాడి, ఓటరు నమోదు చేసుకోవాలని మరియు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పౌర బాధ్యతలు మరియు ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడంలో యూనిట్ నిబద్ధత స్పష్టంగా ప్రతిబింబించింది.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చిట్యాల జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన చిట్యాల పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా చిట్యాల గ్రామ నూతన సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య మరియు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ వార్డు సభ్యులు తౌటం నవీన్,జెట్టి కుమార్, చెర్ల చెందు, పుల్ల నిర్మల,మైదాం శ్రావ్య, వీణ సాలిమ బేగం,వేల్పుల లక్ష్మి, జెట్టి మౌనిక, కోడెల శ్రీలత,అల్లం అనూష శనిగరపు మొగిలి అలాగే విద్యార్థులు ఆశవర్కర్లు వివిధ అనుబంధ సంఘ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ సైదమ్మ

**పాలేరు, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామపంచాయతీ ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ కంచరి సైదమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచరి సైదమ్మజాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంచరి సైదమ్మ మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆరోజు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి ఎంతో కృషి చేశారని, ఆయన కృషి ఫలితమే నేడు తాను సర్పంచ్ గా జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం వచ్చిందని ఆమె అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మరోజు భీష్మ చారి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ దామోదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ద చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సన్న వడ్లు పండించిన 39,475 రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ
- 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా
- 200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులు
- విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ద చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు లబ్ధిదారుల ఖాతాలలో 400 కోట్ల 72 లక్షల నిధులు జమ చేశాం.గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 2,46,855 మంది కుటుంబాలకు 200 కోట్ల 53 లక్షల సబ్సిడీ భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 & 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 66 కోట్ల 33 లక్షలతో నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు. వృథాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కేనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద జిల్లాలో 29 వేల 578 మంది రోగులు 85 కోట్ల 52 లక్షల లబ్ది పొందారని అన్నారు. జిల్లాలో 38 ఆరోగ్య ఉప కేంద్రాలు, సత్తుపల్లి లోని 100 పడకల ఆసుపత్రి, కల్లూరు లోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆ భవనాలను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు. మధిరలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఇటీవలే డిప్యూటి సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, వైరా, కూసుమంచి లలో 100 పడకల ఆసుపత్రులను నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫోనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంతో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం కూసుమంచి జూనియర్ కళాశాలకు 5 కోట్ల 50 లక్షలు, సిరిపురం జూనియర్ కళాశాలకు 5 కోట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి మధిర జూనియర్ కళాశాలకు 4 కోట్లు, ముదిగొండ జూనియర్ కళాశాలకు కోటి 76 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకోండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని ములుగుమాడు గ్రామం రీ సర్వే జరిపి 848 మంది రైతులకు వ్యక్తిగతంగా భూమి రేఖాంశాలు, అక్షాంశాలతో మ్యాప్స్ తయారుచేసామని, జిల్లా వ్యాప్తంగా 306 మంది లైసెన్స్ సర్వేయర్ లుగా నియమితులయ్యారని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ప్రస్తుత సంవత్సరం లక్షా 18 వేల కుటుంబాలకు 79 కోట్ల 19 లక్షలు ఖర్చు చేసి ఉపాధి చేకూర్చడం ద్వారా సాంప్రదాయ నీటి వనరుల పునరుద్దరణ, సిసి రోడ్ల నిర్మాణం, పిల్ల కాలువలు, ఇతర కాలువల పూడిక తీత పనులు పూర్తి చేసామన్నారు. 10 వేల 714 సంఘాలకు 1 వేయి 158 కోట్ల 74 లక్షలు బ్యాంకు లింకేజ్ రుణాలను పంపిణీ చేసామని అన్నారు ఇందిరా మహిళా డెయిరీ పైలెట్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి 2 పాడి గేదేల చొప్పున పంపిణీ చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు. వడ్డీలేని రుణాల పథకం క్రింద పట్టణ ప్రాంతంలోని 936 మహిళా సంఘాల సభ్యులకు 3 కోట్ల 96 లక్షల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించిన శిక్షణ కారణంగా జిల్లాలో ఉన్న 173 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలు పొందిన గిరిజన 11 వేల 786 మంది రైతులకు గల 27 వేల 447 ఎకరాలలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద రాబోయే 5 సంవత్సరాల పరిధిలో సౌర పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయుటకు కార్యాచరణ సిద్దం చేశామని తెలిపారు. కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాల క్రింద ఆడపిల్లల వివాహాల నిమిత్తం ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో ఇప్పటి వరకు 3 వేల 752 మంది లబ్దిదారులకు 37 కోట్ల 59 లక్షల 36 వేల రూపాయలను, జిల్లాలోని 4 వేల 893 కార్మికులకు వివిధ పథకాల క్రింద 22 కోట్ల 26 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. 155 కోట్లతో ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డును మోడల్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపట్టామని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులను ప్రభుత్వం 19 కోట్ల 90 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. నూతనంగా మత్కెపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటిని ఏర్పాటు చేశామని, నాబార్డ్ సహకారంతో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 15 కొత్త గోదాములను నిర్మిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 2003 మంది మల్టిపర్పస్ వర్కర్లకు ప్రభుత్వంచే ప్రమాద భీమా కల్పించామని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు పంచాయతీల పరిపాలనపై ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు, 130 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 140 కోట్లతో 10 రెండు వరుసల రహదారులను, నాలుగు వరుసల రహదారులుగా విస్తరించామని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ ఖమ్మంలో 31 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) నిర్మించామని జిల్లాకు మరొక నాలుగు ఏటీసీ సెంటర్లు మధిర, తిరుమలాయపాలెం, ఏన్కూర్, సత్తుపల్లిలలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో 4 కోట్ల అంచనా వ్యయంతో కొత్త సైక్లింగ్ ట్రాక్ లు, బ్యాటరీ వాహనాలు, పార్క్ సదుపాయాలు, ఓపెన్ జిమ్ విస్తరణ, సోలార్ పార్కింగ్ పనులు చేపట్టామని అన్నారు. అమృత్ పథకం క్రింద 229 కోట్లతో ఖమ్మం నగరంలో చేపట్టిన మంచి నీటి సరఫరా పనులు తది దశలో ఉన్నాయని తెలిపారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మధిర మున్సిపాల్టీలో 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు, ఎస్.డి.ఎఫ్. క్రింద 140 కోట్లతో మధిరలో వరద ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్, అమృత్ పథకం క్రింద 17 కోట్ల 9 లక్షలతో మధిర పట్టణంలో నూతన వాటర్ ట్యాంకర్ల పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పందిళ్లపల్లి పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్., హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకొనగా, సంభాని నగర్ జిపిఎస్., కొత్తగూడెంకు చెందిన ఎంపీపిఎస్ విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్ ఇంగ్లీష్ వన్ హవర్ ఎవ్రీ డే అంటూ ప్రదర్శించిన కళాప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఈసిఆర్ కార్యక్రమం విశిష్టతను తెలియజేసింది. డిఆర్డిఏ, అటవీ శాఖ, ఎన్పిడిసిఎల్ ద్వార చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మన్నగూడెంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగరవేసిన గ్రామ సర్పంచ్ కొండపల్లి లక్ష్మీ కరుణాకర్ రెడ్డి**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి**





**మహబూబాబాద్,ప్రతినిధి జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉత్సాహ భరితంగా మరియు ఘనంగా వేడుకలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ కొండపల్లి లక్ష్మీ కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించి, దేశ భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచారు. విద్యార్థులు, గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్న ఈ వేడుకలో దేశభక్తి గీతాలు, ప్రజా హక్కులు, జాతీయ పతాకాన్ని గౌరవంగా ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి కొండపల్లి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండపల్లి లక్ష్మీ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ,"గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయ పౌరుడి గర్వకారణం. దేశం అభివృద్ధి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం. యువతలో స్వాతంత్ర్య భావం, సమానత్వ అవసరం" అని అన్నారు. అదేవిధంగా గ్రామ సమిష్టి కోసం అందరూ కలిసి పనిచేయాలని, గ్రామ అభివృద్ధి తోడ్పాటు కు అందరు సహకరించాలని, గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం అని గ్రామంలో ఏమి సమస్య వచ్చిన తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఇటీవల సంక్రాంతికి పండగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన వారికి బహుమతులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడికంటి నరసయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు పోష బోయిన రమేష్, వీరస్వామి,ఉప సర్పంచ్ బానోత్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గురుస్వామి,గ్రామ వార్డు సభ్యులు, గ్రామ వివోలు, సిఏలు, మహిళా సంఘాలు, అంగన్వాడి టీచర్స్, ఆశావర్కర్లు, యువకులు గ్రామస్తులు, గ్రామ సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మంచి వార్త రూపంలో పంపించగలరు. గ్రామం గురించి సర్పంచ్ మాట్లాడిన వార్త రూపంలో పంపించగలరు

## 66వ డివిజన్‌లో జై తెలంగాణ పెయింట్ కార్యక్రమం చవరియా కరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ








**కరీంనగర్ టౌన్ జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు జనవరి 26, 2026న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 66వ డివిజన్ వాల్మికినగర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అఖిల భారతీయ వాల్మీకి మహాపంచాయత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చవరియా కరణ్ సింగ్ గౌరవప్రదంగా "జై తెలంగాణ పెయింట్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ పార్టీ రంగులతో గోడలపై జై తెలంగాణ నినాదాన్ని ముద్రిస్తూ ప్రజల్లో పార్టీపై విశ్వాసాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ పార్టీ ఆశయాలు, తెలంగాణ అభివృద్ధిపై పార్టీ నిబద్ధతను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా చవరియా కరణ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షానే నిలబడుతుందని అన్నారు. అలాగే మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హన్మకొండ,జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్న పేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి మల్లేశం కొబ్బరి కాయ కొట్టి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ కార్య క్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీలో జెండా పండుగ సంబరాలు

# జరుపుకున్న నూతన సర్పంచులు



**నూతన సర్పంచులకు ఇదే మొదటి పండుగ.**

**వారి ఆనందాలకు అవధులు లేవు.**







**తొర్రూర్ ప్రతినిధి జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జెండా పండుగ అంటే మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్న నూతనంగా ఎన్నికైన సర్పంచులు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మొట్టమొదటిసారిగా 77వ గణతంత్ర దినోత్సవ జెండా పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఊరేగింపుగా వచ్చి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారు ఆలపించిన గేయాలు పాఠశాలలో వారు వేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకునేలా వేషధారణతో గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలోకి వచ్చి గ్రామస్తులందరినీ ఆనందపరిచారు. తొర్రూరు మండలంలోని గుర్తూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు మొదటిసారిగా గ్రామ సర్పంచ్ విసంపల్లి కవిత బాలకృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. గ్రామంలోని ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి ఊరేగింపుగా వారు వేసుకున్న వేషధారణతో గ్రామపంచాయతీ కార్యాలయం చేరుకొని గ్రామ ప్రజలందరికీ ఆకట్టుకునేలా చిన్నారులు జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కవితా బాలకృష్ణ ప్రసంగిస్తూ 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు మొదటిసారిగా జరుపుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్నప్పుడే ఆదర్శ గ్రామంగా ఉంటుందని ఎవరికైనా సరే సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు ,వీఆర్ఏ, సిఏలు ,పాఠశాల విద్యార్థులు, మాజీ సర్పంచులు ,మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, గ్రామస్తులు ,ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు అనంతరం అక్కడకి వచ్చిన చిన్నారులందరికీ మిఠాయిలను పంచిపెట్టారు.

## బిట్టు (చరిత్)యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు, పండ్లు అందజేత



**హన్మకొండ,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్న పేట లోని ప్రాథమిక పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు బిట్టు (చరిత్) జ్ఞాపకార్థమై బిట్టు యువసేన వారు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు పండ్లు అందజేసి వారికి తమకున్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారిని అభినందించారు. వీరిలో ఆర్. కొమురయ్య, గుండా. ప్రభాకర్, ఆర్. సురేఖ, విద్యార్థిని, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామంలో రెండు జెండాలు.

**● తాజా సర్పంచి ఒకవైపు, మాజీ సర్పంచ్ మరోవైపు ● ఒకే పండుగ, జెండాలు రెండు, తాజా ఒకవైపు ,మాజీ మరోవైపు ,ఇద్దరు కాంగ్రెస్ పార్టీనే.**



**తొర్రూర్ ప్రతినిధి జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలంలోని గుర్తూరు గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల ఉప్పలయ్య , జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం జాతీయ గీతాలాపన చేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకొని స్వాతంత్ర పోరాట అమరవీరులను స్మరించుకొని నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యకమం లోమాజీ ఎంపీటీసీమోత్కూరి సాహితీ మరియు పాలకుర్తి నియోజక వర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంజాల బుచ్చిరాములు, గుర్తూరు కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి నాయకులు లలిత మహేందర్ మరియు 9వ వార్డ్ సభ్యులు మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాసర్ల కల్పన రవి కుమార్ నియోజక వర్గ నాయకులు ముత్యం అన్వేష్ గౌడ్ ,మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఆవుల సుజాత, రవి గేల్ గ్రామ సీనియర్ నాయకులు గుద్దేటి వెంకన్న , బోయిని రాజన్న ,వెల్తూరి సంజీవ పంజాల అజయ్ గుడివాడా యాకయ్య, పంజాల లక్ష్మినారాయణబొర్రా కుమార్ ,ఈదునూరి రాజు, వెల్తూరి నాగరాజు, ఏర్పుల సంతోష్ పిట్టల రాకేష్, అనుమాస రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# విద్యా వ్యతిరేక విధానాలను ఉద్యమంతో అరికట్టాలి

**● రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కంపాటి పృథ్వీ, ఎస్.అనిల్ ● పి.డి.ఎస్.యు 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు అట్టహాసంగా ప్రారంభమై విజయవంతంగా ముగిశాయి ● మహాసభల్లో నూతన కార్యవర్గం ఏకగ్రీవం ● రాష్ట్ర అధ్యక్షులుగా కంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అనిల్ ఎన్నిక**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను ఉద్యమంతో కట్టడి చేయాలని రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కంపాటి పృథ్వీ, ఎస్.అనిల్ అన్నారు. రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కంపాటి పృథ్వీ, ఎస్. అనిల్, రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం నగరంలోని జార్జ్ రెడ్డి నగర్, భక్త రామదాసు కళాక్షేత్రంలో మూడు రోజుల పాటు (జనవరి 23, 24, 25) అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు, యువకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలు, ప్రైవేటీకరణ, కమర్షియలైజేషన్ దాడులు, ఫీజుల భారం, నిరుద్యోగం వంటి సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. విద్య హక్కును కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. బహిరంగ సభ, విద్యా గోష్టి, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని రగిలించాయని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించాలనే సంకల్పాన్ని మహాసభ ప్రకటించింది. ఈ మహాసభల్లో నూతన రాష్ట్ర నాయకత్వాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళికను ఆమోదించుకోవడం జరిగింది.పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్, ఉపాధ్యక్షులు బి. నర్సింహరావు వరంగల్–హన్మకొండ, ఎం. నరేందర్ నిజామాబాద్, ఎస్.రాకేష్ హైదరాబాద్, దీక్షిత హైదరాబాద్, మునిగెల శివ, ప్రశాంత్ భద్రాద్రి కొత్తగూడెం. రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా వంగూరి వెంకటేష్ ఖమ్మం, సురేష్ కామారెడ్డి, డాక్టర్ కర్కా గణేష్ నిజామాబాద్, బోయినపల్లి అజయ్ వరంగల్–హన్మకొండ, వీరభద్రం భద్రాద్రి కొత్తగూడెం, కోశాధికారిగా అంగిడి కుమార్ కరీంనగర్. రాష్ట్ర కమిటీ సభ్యులుగా హరీష్, నాగరాజు, చైతన్య హైదరాబాద్, సీతారాం, మారుతి, మహబూబ్ నగర్, వెంకటేష్, మహేష్ నారాయణపేట, దినేష్ వనపర్తి, హరీష్ గద్వాల, అఖిల్ నిజామాబాద్, స్పందన, శ్రవణ్ భద్రాద్రి కొత్తగూడెం, టి.లక్ష్మణ్, శశి కిరణ్ ఖమ్మం, బాలకృష్ణ, వినయ్, వి.కావ్య, పి.అనూష, వరంగల్ – హన్మకొండ, అనిల్, అషూర్ నిజామాబాద్, హర్షవర్ధన్ నల్గొండ, చందర్ రావు సూర్యాపేట, సిద్దిపేట మధుసూదన్, వినోద్ ఆదిలాబాద్, బొట్ల గౌతమ్ మహబూబాబాద్, రాందాస్ కామారెడ్డి, నిర్మల్ కిరణ్, తుర్రం నవీన్ లతో పాటు ఇద్దరు కో ఆప్షన్స్ సభ్యులు ఇవ్వడం జరిగింది. ఈ మహాసభల్లో విద్య, ఉద్యోగాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని తీర్మానించారు. నూతన జాతీయ విద్యావిధానం –2020 రద్దు చేయాలి, యూజీసీ నూతన ముసాయిదా వెనక్కి తీసుకోవాలి, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి, కార్పొరేట్ విద్యాసంస్థల రద్దుకై ఉద్యమించాలి, స్కాలర్ షిప్స్, మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకనుగుణంగా పెంచి సకాలంలో విడుదల చేయాలి, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లను రద్దు చేయాలి, ఇంజనీరింగ్, వైద్య విద్యలో డొనేషన్ల రద్దుకై ఉద్యమించాలి, విద్యాలయలలో కులం, మతతత్వం, లింగ వివక్ష, మూఢాచారాలకు వ్యతిరేకంగా చైతన్యం పెంపొందించే పాఠ్యాంశాలకై కార్యక్రమాలు చేపట్టాలి, ఎస్సీ, ఎస్టీ సప్లాన్ నిధులు ఖర్చు చేయాలి, బీసీ సబ్లాన్ చట్టం చెయ్యాలని తీర్మానాలు చేయడం జరిగింది. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, మేధావులు, మీడియా మిత్రులకు పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహరావు, నరేందర్, శివ, సహాయ కార్యదర్శులు వెంకటేష్, వీరభద్రం, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత తండ్రిని పరామర్శించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బిజెపి నేత కొండపల్లి శ్రీధర్ రెడ్డి తండ్రి రాఘవరెడ్డి అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న టిడిపి పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాఘవరెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తొంటి ఎముకకు సర్జరీ చేయించుకొని కోలుకొంటున్న మధిర నివాసి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తండ్రి కొండపల్లి రాఘవరెడ్డిని సోమవారం పరామర్శించి త్వరగా పూర్తిగా కోలుకోవాలని వాసిరెడ్డి రామనాథం ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథంతో పాటు టీడీపీ ఖమ్మం జిల్లా కార్యాలయ మేనేజర్ నీరుడు రాంబాబు తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీలో 3.23లక్షలతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**● ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**





**కల్లూరు, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కల్లూరు మున్సిపాలిటీలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేయడంతో పాటు, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కల్లూరులోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుంటామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. **అభివృద్ధి పనుల శంఖుస్థాపన** మున్సిపాలిటీ పరిధిలో మొత్తం రూ.3.23 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గారు భూమి పూజ చేశారు: సెంట్రల్ లైటింగ్ & డివైడర్: 1.80 కోట్లు జంక్షన్ అభివృద్ధి 50 లక్షలు, ప్రధాన రహదారి వర్షపు నీటి కాలువ (డ్రైనేజీ) మిగిలిన నిధులతో ప్రధాన కాలువ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని, అభిమానులు మరియు కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అభిమానుల కోలాహలం మధ్య ఈ వేడుక ఘనంగా జరిగింది. ఈ పర్యటనలో మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ రామదుర్గారెడ్డి, ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, పెద్ద బోయన శ్రీనివాసరావు, పేరువంచ గ్రామ సర్పంచ్ కేసర్ నిర్మల మోహన్ రెడ్డి, పెద్ద కోరుకొండి గ్రామ సర్పంచ్ నాగమణి, ధారా రంగ, కాటేపల్లి కిరణ్ కుమార్ , భానోత్‌హతీరం,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయమైన 'తెలంగాణ భవన్' నందు భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ , జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. నేడు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన అత్యంత శుభదినం అని, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సుదినమని ఆయన అభివర్ణించారు. జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, తిరుమలయపాలెం మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మబ్బుల్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమ్మర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్ లు శ్రీవిద్య, శీలంశెట్టి రమా వీరభద్రం, తోట రామారావు, బత్తుల మురళి, ముత్యాల వెంకటప్పారావు, మహిళా నాయకురాలు భారతి, కొల్లు పద్మ, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, బుర్హాన్, ఆసిఫ్, నాయకులు సద్దాం షేక్, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, (కార్మిక విభాగం) పాష, (ఆటో యూనియన్) సత్తార్, షకీనా, చీకటి రాంబాబు, సతీష్, ఉస్మాన్, మునాఫ్, ఇలియాస్, వెంకట్, తదితర జిల్లా స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.